జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 22 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 6


## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 21,(ప్రజా జ్యోతి)** జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఏటీఎంలు , సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా సుమారు 83,635 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని మొత్తం

మిగతా 2 లో...



6 లో..

## పోలీస్ ప్రయత్నాలకు కార్పొరేషన్

# సహకారం శూన్యం?

- ట్రాఫిక్ నియంత్రణలో సమన్వయం లోపం బహిర్గతం
- బస్టాండ్–సూపర్ బజార్–ఓల్డ్ డిపో మార్గంలో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు
- ఇప్పటికే అరైవ్–అలైవ్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచుతున్న పోలీస్ శాఖ
- తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రమాదాల తీవ్రత పెరిగే అవకాశం

కొత్తగూడెంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను నియంత్రించేందుకు పోలీస్ శాఖ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అరైవ్–అలైవ్ కార్యక్రమం ద్వారా వాహనదారులకు రోడ్డు భద్రతపై సూచనలు ఇస్తూ ప్రమాదాలను తగ్గించేందుకు కృషి చేస్తున్నారు. ఈ ప్రయత్నాలకు అనుగుణంగా కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పట్టణంలోని ఫుట్‌పాత్‌లు భారీగా ఆక్రమణలకు గురవ్వడంతో పాదచారులు రోడ్లపైనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీని వల్ల రోడ్డు ప్రమాదాలకు అవకాశం పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

● కొత్తగూడెం, ప్రజాజ్యోతి

## మహాకుంభాభిషేక ఏర్పాట్లపై ఎమ్మెల్యే జారె సమీక్ష

- బాలాజీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన



**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో మే 1 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్న మహాకుంభాభిషేక మహోత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం పరిశీలించారు. ఆలయ ప్రాంగణాన్ని సందర్శించిన ఆయన నిర్వహణ ఏర్పాట్లు, భక్తులకు అందించాల్సిన సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి పర్యవేక్షణలో జరగనున్న ఈ మహోత్సవాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశముండటంతో తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వాహన పార్కింగ్, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మంజూరైన సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు

మిగతా 2 లో...

## గోదావరి తీరానికి 'హరిత' కళ

- డంపింగ్ యార్డ్ నుంచి ప్రకృతి వనం వైపు అడుగులు..
- దశాబ్దాల నాటి చెత్త క్లియర్.. ఐదు ఎకరాల్లో 10 వేల మొక్కలు
- సారపాక - భద్రాచలం వంతెనపై వెలిగిన విద్యుత్ కాంతులు
- పర్యావరణ పరిరక్షణే ధ్యేయం: సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట



**భద్రాచలం టౌన్ ,ఏప్రిల్ 21 , ప్రజా జ్యోతి ,** భద్రాచలంలోని గోదావరి నది ఒడ్డున ఉన్న దశాబ్దాల నాటి పురాతన చెత్త డంప్ సైటును ఐటీడీఏ పీవో బి రాహుల్ మరియు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పనిచేసిన సమయంలో ఆయన మద్దతుతో సబ్ డివిజనల్

మిగతా 2 లో...

## బరితెగించిన 'ఇసుక మాఫియా'

- అక్రమ రవాణాను అడ్డుకునేందుకు వెళ్లిన ఉపసర్పంచ్పై దాడికి యత్నం
- అడ్డుకుంటే దాడులేనా..?
- పోలీసులకు సమాచారం ఇచ్చినా రాలేదని ఆవేదన



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండలంలో ఇసుక మాఫియా ఆగడాలు పరాకాష్టకు చేరుకుంటున్నాయి. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిని అడ్డుకుంటూ అధికారి, ప్రజాప్రతినిధి అని తేడా లేకుండా ఇసుక మాఫియా దాడులకు తెగబడుతోంది. ఇటీవల కాలంలో రెవెన్యూశాఖకు చెందిన డిటివో పై, ఓ పార్టీ నాయకుడిపై, ప్రస్తుతం ఓ ప్రజాప్రతినిధిపై (సారపాక ఉపసర్పంచ్) పై దాడికి యత్నించిన సంఘటనలు ఉన్నాయి. అక్రమ ఇసుక రవాణాపై స్థానికంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి ఉపసర్పంచ్ అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు బ్రిడ్జి సమీపంలోని అనధికార ర్యాంపు ప్రదేశానికి వెళ్లగా ప్రజాప్రతినిధిపై ఇసుక మాఫియా దాడికి యత్నించిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటనతో మండలంలో ఇసుక మాఫియా ఏ మేరకు బరితెగిస్తుందో చెప్పనవసరంలేదన్న విధంగా మారింది. వివరాలిలా ఉన్నాయి. సారపాక బ్రిడ్జి సమీపంలోని

మిగతా 2 లో...

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

168 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 56 కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరిందని, ముఖ్యంగా ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి ప్రాంతాల్లో అధికంగా ధాన్యం వచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం గ్రేడింగ్ ప్రక్రియను సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. రైస్ మిల్లర్ల నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించడంతో పాటు టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.. నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా కొనుగోళ్ల పకడ్బందీగా నిర్వహించాలని, కూలీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు తమ కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే విక్రయించాలని పిలుపునిచ్చారు. ధాన్యాన్ని తాలు, తడి లేకుండా శుభ్రంగా కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ, మిల్లుల కేటాయింపులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# మహాకుంభాభిషేక ఏర్పాట్లపై ఎమ్మెల్యే జారె సమీక్ష



(మొదటి పేజీ తరువాయి...)

మెరుగుపర్చడం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో స్వర్ణ, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, ఎస్సై విజయసింహారెడ్డి, శివాలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, ఆలయ చైర్మెన్ పాకాల వెంకటరమణ, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, స్వామి భక్తులు పాల్గొన్నారు.

# బరితెగించిన 'ఇసుక మాఫియా'

(మొదటి పేజీ తరువాయి...)

అనధికార ర్యాంపు నుంచి 30 ట్రాక్టర్ల వరకు ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని తెలుసుకుని ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్ రాత్రి 11 గంటల సమయంలో ఆ అక్రమ రవాణా అడ్డుకునే ప్రయత్నం చేశారు. కాగా ఆయనతో పాటు కొందరు మీడియా మిత్రులు కూడా కవరేజికి వెళ్లగా అప్పటికే ఉపసర్పంచ్ వచ్చిన విషయం తెలుసుకున్న ఇసుకమాఫియా తనపై కత్తులతో దాడికి యత్నించే ప్రయత్నం చేశారు. మీడియా ఉండటాన్ని గమనించి వెనక్కు తగ్గారు. ఈ విషయాన్ని పోలీసులు, రెవెన్యూశాఖ అధికారులకు తెలిపేందుకు తాను ఫోన్లు చేయగా ఎవరూ స్పందించలేదు. దీంతో ఆయన ఆగ్రహానికి గురై పాల్వంచ డీఎస్పీకి ఫోన్ చేసి సమాచారం అందించడంతో కొద్దిసేపటికి పోలీసులు వచ్చి అక్రమ రవాణా చేస్తున్న ఏడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తనపై దాడికి యత్నించిన ఇసుక మాఫియా వ్యక్తులపై పోలీసు స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనపై దాడికి యత్నం చేసిన సమయంలో రక్షణ కోసం పోలీసులకు ఫోన్ చేసినా స్పందించలేదని, బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా ఉన్న తాను ఫోన్ చేస్తేనే స్పందించని పోలీసులు సామాన్యులకు ఎలా న్యాయం చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడి విషయాన్ని ఎస్పీ దృష్టికి సైతం తీసుకువెళతానని ఉపసర్పంచ్ తెలిపారు. ఇదిలా ఉండగా ఇదే సారపాక ర్యాంపులో గతంలో ఆర్ఐ గా పనిచేసిన ముత్యయ్యపై, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఓ నాయకుడిపై ఇసుక మాఫియా దాడులకు ప్రయత్నించినట్లు పలు పత్రికల్లో వార్తలు సైతం వచ్చాయి. అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో ఇసుక మాఫియా దాడులు పరాకాష్టకు చేరుతున్నాయని అటు పోలీసు, ఇటు రెవెన్యూశాఖ పనితీరుపై ప్రజలు మండిపడుతున్నారు.

# గోదావరి తీరానికి 'హరిత' కళ





(మొదటి పేజీ తరువాయి...)

అడ్మినిస్ట్రేషన్ సమగ్ర గ్రీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ప్రారంభించడంతో గోదావరి కరకట్ట ప్రదేశాలలో ప్రకృతి వనం ఏర్పాటుకు మార్గం సుగమమైనదని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు. మంగళవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి గత సంవత్సరం గోదావరి గోదావరి కరకట్ట ప్రదేశాలలో చేపట్టిన కార్యక్రమాల గురించి ఆయన పూర్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2025 మరియు ఫిబ్రవరి 2026 మాసంలో ప్లాస్టిక్ వ్యర్థాలను 100 కిలోల వరకు తొలగించడం జరిగిందని అలాగే అక్టోబర్ 2025లో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఐదు ఎకరాలలో పదివేల యూకలిప్టస్ మొక్కలు గ్రామపంచాయతీ సహకారంతో నాటించి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం జరిగిందని అన్నారు. నవంబర్, డిసెంబర్ 2025 మాసములో దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తను క్లియర్ చేయడానికి భారీ యంత్రాలను మోహరించి, ఇసుక ఎక్స్ వెయిటర్ లారీలు వ్యర్థాలను గ్రామ పద్ధతిలో తొలగించడం జరిగిందని అన్నారు. క్లియర్ చేసిన భూమిని గ్రైండింగ్ చేసి ప్లాంటేషన్ కోసం సిద్ధం చేసి భద్రాచలం జిపి ద్వారా బయోరీమిడేయేషన్ ప్రయత్నంగా పదివేల యూకలిప్టస్ మొక్కలు నాటి గ్రామపంచాయతీ భద్రాచలం ద్వారా క్రమం తప్పకుండా వాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్నారని అన్నారు. గోదావరి ఒడ్డున ఉన్న గ్రీన్ జోన్ క్లైమ్ చేసిన వ్యర్థాల డంపింగ్ యార్డ్ నుండి కనిపించే రూపాంతరం రాబోయే రెండు మూడు సంవత్సరాలలో గోదావరి నదీ తీర ప్రాంతం యొక్క పర్యావరణ ఆరోగ్యాన్ని గన్నియంగా పెంచుతుందని ప్రాంతాన్ని మరింత శుభ్రపరచడం మరియు పునరుద్ధరించడంలో మంచి పురోగతి సాధిస్తుందని అన్నారు. దీని ప్రభావం వలన దశాబ్దాల నాటి చెత్త డంపింగ్ స్థలం గోదావరి పొడవున మంచి గ్రీన్ జోన్ గా రూపాంతరం చెంది పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరిస్తుందని దీంతో ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజానీకానికి ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. సారపాక భద్రాచలం వంతెన జాతీయ రహదారి అధికారులతో నిరంతర సమన్వయం ఫలితంగా 2026 మార్చ్ లో సారపాక భద్రాచలం వంతెన పై వీధి లైట్లు ఏర్పాటు చేయబడ్డాయని దీర్ఘకాలంగా ఉన్న ప్రజా భద్రత సమస్యను పరిష్కరించడం జరిగిందని అన్నారు. సి ఎస్ ఆర్ కార్యకలాపాల కింద ఐటీసీతో సమన్వయం చేసుకొని వంతెనకు రెండు వైపుల నుండి అప్రోచ్ రోడ్ల మధ్యస్థం పొడవునా పూల పెంపకం మరియు గ్రీన్ కవర్ పెంపుదల చేపట్టిందని, మార్చి 2026లో పూర్తయిందని, దీని ఫలితంగా సౌందర్యం మరియు ఆకుపచ్చ కవర్ గనియంగా మెరుగుపడిందని అన్నారు. బ్రిడ్జి ఐకె ఇల్యూమీనేషన్ ద్వారా మెరుగైన రహదారి భద్రత, కీలకమైన ధమనుల రోడ్ల వెంట సౌందర్యం మరియు గ్రీన్ కవర్ తో గణనీయమైన మెరుగుదల, పరిపాలన మరియు కార్పొరేట్ సిఎస్ఆర్ మధ్య సమర్థవంత మైన సమన్వయం ద్వారా సాధించబడిందని ఆయన అన్నారు.

# కొత్తగూడెంలో ఫుడ్ ఫెస్టివల్ ఫ్లాప్ షో

- ప్రచారం ఫుల్లు... నిర్వహణ నిల్లు!
- విభిన్న రకాల వంటకాలు... రుచి ఎక్కడ?
- ఫుడ్ ఫెస్టివల్ కంటే సాధారణ హోటళ్లు మేలు
- ఫుడ్ కంటే ఎంట్రీ ఫీజుకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన నిర్వాహకులు?
- టాబేమోనో ఫెస్టివల్ ఫుడ్ ఎగ్జిబిషన్ పేరుతో ఎంట్రీ ఫీజులు, అధిక ధరల దోపిడీ
- అంచనాలకు తగ్గ ఏర్పాట్లు లేక నిరాశలో సందర్శకులు
- ఇకపై ఇలాంటి ఈవెంట్లపై కఠిన పర్యవేక్షణ అవసరం





**కొత్తగూడెం, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)**

పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ ప్రజలను ఆకట్టుకోవాలని ప్రయత్నించిన టాబేమోనో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహణలో తీవ్ర లోపాలు బయటపడటంతో ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. పోస్టాఫీస్ పరిధిలోని సింగరేణి ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన ఈ ఫెస్టివల్‌కు ముందుగా ఇచ్చిన హైప్‌కు తగ్గట్టుగా ఏర్పాట్లు లేకపోవడంతో సందర్శకులు తీవ్ర నిరాశకు గురయ్యారు. అన్ని రకాల వంటకాలు ఒకే వేదికపై అనే ప్రచారంతో భారీగా జనాన్ని రప్పించిన నిర్వాహకులు వాస్తవానికి మాత్రం పరిమిత సంఖ్యలో స్టాల్స్‌తోనే సరిపెట్టారని సందర్శకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విభిన్న రకాల వంటకాలు రుచి చూడాలని ఆశతో వచ్చిన వారికి సాధారణంగా బయట దొరికే వాటికంటే ఎక్కువగా ఏమీ కనిపించలేదని చెబుతున్నారు. కొందరు సందర్శకులు లోపలికి వెళితే అంతా శూన్యమే అన్నట్లుంది అని అసహనం వ్యక్తం చేశారు. ఇక ఫుడ్ ఫెస్టివల్‌కు ప్రవేశం చాలంటేనే ఒక్కొక్కరికి రూ.50 ఎంట్రీ టికెట్ వసూలు చేయడం పిల్లలకు కూడా టికెట్ తీసుకోవాలని డిమాండ్ చెయడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఫెస్టివల్ పేరుతో టికెట్ ఛార్జ్ వసూలు చేయడం సరైన విధానం కాదని పలువురు అభిప్రాయపడ్డారు. ఫుడ్ తినడానికి వెళ్లినా ముందే టికెట్ కొనాలి అంటే ఇది ఏ రకం ఫెస్టివల్? అంటూ సందర్శకులు ప్రశ్నిస్తున్నారు. అదే సమయంలో స్టాల్స్ వద్ద కూడా అధిక ధరలు వసూలు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బయట దొరికే ధరల కంటే రెట్టింపు ధరలకు ఆహారం విక్రయించడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా వంటకాల నాణ్యత, రుచి కూడా ఆశించిన స్థాయిలో లేకపోవడంతో సందర్శకులను ఆకట్టుకోవడంలో పూర్తిగా విఫలమైందని చెప్పాలి. ఫుడ్ ఫెస్టివల్ పేరుతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ప్రజలకు కొత్త అనుభవం ఇవ్వడం కంటే ఆర్థికంగా దోపిడీ చేసే వేదికగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలను దోచుకోవడానికే ఈ ప్రోగ్రాం ఏర్పాటు చేసినట్టుందనే భావన వ్యక్తమవుతోంది. ఇలాంటి కార్యక్రమాలకు అనుమతులు మంజూరు చేసే ముందు సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో వివరాలు సేకరించి నిర్వహణ ప్రమాణాలను పరిశీలించాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సరైన ప్రణాళిక, నాణ్యత, పారదర్శకత లేకుండా జరిగే ఈ తరహా ఈవెంట్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మొతదు మించి భారీ ప్రచారం.. తక్కువ స్థాయి నిర్వహణ – అధిక ధరలు వసూళ్లు అనే మూడు ప్రధాన కారణాలతో ఈ ఫుడ్ ఫెస్టివల్ కొత్తగూడెం ప్రజలకు చేదు అనుభవంగా మిగిలింది. ఇకపై ఇలాంటి కార్యక్రమాలపై అధికారులు పర్యవేక్షణ పెంచకపోతే ప్రజల నమ్మకం పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో ఎమ్మెల్యే పాయం

**పినపాక,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** పినపాక మండలంలోని ఏడుళ్ల బయ్యారం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు ఆరవ శ్రీలత తన కొత్త గృహంలో గృహప్రవేశం నిర్వహించుకోగా, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను అభినందించా రు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేదల



సొంతింటి కల సాకారం అవుతోందని పేర్కొన్నారు.అనంతరం ఈ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కంది తిరుపతిరెడ్డి రిటర్మెంట్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ శ్రీనివాస రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు గోడిశాల రామనాథం, స్థానిక సర్పంచ్ వాగబోయిన చందద్రావు , భూపాలపట్నం సర్పంచ్ స్వప్న, పినపాక సర్పంచ్ అలివేలు,వివిధ గ్రామపంచాయతీ సర్పంచులు, స్థానిక ఉపసర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ అధికారి చేతులమీదుగా ప్రశంసా పత్రం

- **జాతీయ లోక్ అదాలత్‌లో ప్రతిభ చూపిన ఎస్ హెచ్‌ఓ యాయతిరాజు**




**అశ్వారావుపేట, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి :** డ్రంకెన్ డ్రైవ్, పిట్టి కేసుల పరిష్కారంలో ఉత్తమప్రతిభ కనబరిచి జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఎక్కువ కేసులను పరిష్కరించేందుకు కృషి చేసిన అశ్వారావు పేట ఎస్ హెచ్ ఓ యాయాతి రాజును జిల్లా పోలీస్ అధికారి రోహిత్ రాజ్ ప్రశంసించి, ప్రశంసా పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజ్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారానే త్వరితగతిన కేసుల పరిష్కారం సాధ్యమవుతుందని, ప్రజలకు న్యాయం త్వరగా అందుతుందన్నారు. జిల్లాలో ప్రతి స్టేషన్ పరిధిలో కేసులను తక్కువ సమయంలో పరిష్కరించేందుకు పోలీసు అధికారులు కృషి చేయాలని సూచించారు. కేసుల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించిన ఎస్ ఐ యాయాతి రాజును సిఐ నాగరాజు, పలువురు పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఏడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని సారపాక బ్రిడ్జి కింద గోదావరిలో అనధికార ఇసుక ర్యాంపు నుంచి ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను బూర్గంపహాడ్ పోలీసులు సోమవారం రాత్రి పట్టుకున్నారు. ఎస్సై నాగభిక్షం తెలిపిన వివరాల ప్రకారం... గోదావరి నదిలో బ్రిడ్జి కింద ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లలో లోడ్ చేసి తీసుకువెళుతుండగా ఎస్సై సిబ్బందితో అక్కడకు చేరుకుని ఏడు ట్రాక్టర్లను పట్టుకుని పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### ››› ఉపసర్పంచ్ ఫిర్యాదు...

సోమవారం రాత్రి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు సారపాక బ్రిడ్జి కిందకు వెళ్లగా ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్ పై ఇసుక మాఫియా దాడికి యత్నించారు. ఈ దాడి యత్నానికి సంబంధించి మంగళవారం ఉపసర్పంచ్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారని ఎస్సై నాగభిక్షం తెలిపారు. ఈ సంఘటనపై విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై కేసునమోదు చేస్తామని తెలిపారు.

## గ్రామపంచాయతీ సెక్రటరీలు విధులు సక్రమంగా నిర్వహించాలి

- **డీపీవో సుధీర్ కుమార్**



**పినపాక,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీలలో సెక్రటరీలు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) సుధీర్ కుమార్ ఆదేశించారు.మంగళవారం ఆయన పినపాక మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఈ. బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో రమాదేవి అనే మహిళ తన దుకాణం విషయంలో నష్టపోయానని చేసిన ఫిర్యాదుపై విచారణ నిర్వహించినట్లు తెలిపారు. అయితే ఆ విచారణకు దరఖాస్తుదారులు పూర్తిగా సహకరించలేదని ఆయన పేర్కొన్నారు.అనంతరం సీతంపేట, భూపాలపట్నం గ్రామపంచాయతీలను పరిశీలించి, అభివృద్ధి పనులు, రికార్డుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ సెక్రటరీలు ఖాజా హుస్సేన్, తరుణ్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ భవిష్యత్తుకు గ్యారంటీ

- **నా చివరి కోరిక మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడడమే మాజీ మంత్రి వనమా**

**పాల్వంచ, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి:** కొత్తగూడెం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కీలక సమావేశం నిర్వహించబడింది. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు స్వగృహంలో పాల్వంచ పట్టణ, మండల ముఖ్య కార్యకర్తలు, నాయకులతో ప్రత్యేకంగా ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ఆదేశాల మేరకు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు స్పష్టమైన కార్యాచరణను రూపొందిస్తున్నామని తెలిపారు. బూత్ స్థాయి నుంచి బలమైన కమిటీల నిర్మాణమే రాబోయే ఎన్నికల్లో విజయానికి పునాది అవుతుందని స్పష్టం చేశారు.కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జిగా వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాబోయేది మళ్లీ కేసీఆర్ నాయకత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని పేర్కొంటూ, కేసీఆర్ గెలుపును ఏ శక్తి కూడా అడ్డుకోలేదన్నారు. రాష్ట్ర ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత పెరుగుతోందని విమర్శించారు.వనమా భావోద్వేగంతో మాట్లాడుతూ, “నా చివరి కోరిక మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడడమే” అని చెప్పడంతో సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నింపింది.బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్, సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, కనగాల బాలకృష్ణ, మల్లెల రవిచంద్ర, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, కాంపెల్లి కనకేష్, మండల అధ్యక్షుడు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్మూర్తి, కార్పొరేటర్లు బత్తుల మధుచంద్, సింధూ తపస్వి, గుగులోత్ రాంబాబు, గోవాడ గుణచరిత్, మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, ఆర్కే, ముత్యాల ప్రవీణ్, దాసరి నాగేశ్వరరావు, మిరియాల అలివేలు, అల్లిసాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పర్యటనను జయప్రదం చేయండి



**ఇల్లందు, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి:** నేడు ఇల్లందులో పర్యటించనున్న రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్ లు కోరారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు ఇల్లందు మున్సిపల్ పరిధి పదో వార్డులో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. అనంతరం ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికైన చైర్ పర్సన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులను సన్మానించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ చైర్ పర్సన్ నూతన ఛాంబర్ ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఇల్లందు మండలంలోని మర్రిగూడెం గ్రామపంచాయతీలో రామకృష్ణాపురం గ్రామంలో రూ. 3.30 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన బిటి రోడ్డు పనులను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య లు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, వార్డు కౌన్సిలర్లు చిల్లా విజయ భారతి, మహమ్మద్ జాఫర్, గోపగాని రాజు, అజ్మీరా వంశీ, షేక్ సైదామియా, కో ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, హసీనా, నాయకులు బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, సుదర్శన్ కోరి, రవిశంకర్, ఉల్లింగ సతీష్ పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీరుస్తున్న చలివేంద్రం

- **రాజస్థాన్ సేవర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం**
- **ప్రజలకు స్వచ్ఛమైన చల్లని మినరల్ వాటర్ అందజేత**



**ఇల్లందు, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి:** ఇల్లందు పట్టణంలోని నెహ్రూ చౌక్ లో రాజస్థాన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ఏప్రిల్ 5న ప్రారంభించారు. ఈ చలివేంద్రం ప్రారంభించినప్పటి నుండి నిత్యం వివిధ అవసరాల నిమిత్తం ఆమ్ బజార్, నెహ్రూ చౌక్ కు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడం జరుగుతుంది. ప్రజలకు స్వచ్ఛమైన చల్లని మి నరల్ వాటర్ ను 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా రాజస్థాన్ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు విశ్వనాథ్ లాహోటి, బాలాజీ రాంమందిర్ అధ్యక్షుడు సునీల్ తోత్ల మాట్లాడుతూ రాజస్థాన్ సేవా ట్రస్ట్ ఆధ్వ ర్యంలో నెహ్రూ చౌక్ లో ప్రతి ఏడాది వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చల్లని మినరల్ వాటర్ ను చలివేంద్రం ద్వారా అందజేయడం జరుగు తుందన్నారు. సుదూర ప్రాంతాల నుండి ఇల్లందుకు వచ్చే ప్రజలకు మంచినీటి కోసం ఇబ్బందులు పడవద్దని రాజస్థాన్ సేవా ట్రస్ట్ ద్వారా మంచినీటిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. నెహ్రూ చౌక్ లో రాజస్థాన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛమైన చల్లని మినరల్ వాటర్ అందజేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మానవత్వం చాటిన సిఆర్పిఎఫ్ వైద్యుడు



**చర్ల, ఏప్రిల్ 21:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రుడికి సిఆర్ పి ఎఫ్ 151 బెటాలియన్ కు చెందిన వైద్యుడు డాక్టర్ నీరజ్ పాండే వైద్యం అందించి మానవత్వం ప్రదర్శించారు . వివరాలలోకి వెలితే ఆర్ కలివేరు గ్రామానికి చెందిన పొడియం రాజు ద్విచక్ర వాహనంపై చర్ల వైపు పని నిమిత్తం వెలుతుండగా సి ఆర్ పి ఎఫ్ క్యాంప్ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడటంతో గాయాలపాలయ్యాడు. ప్రమాదాన్ని గమనించిన జవాన్లు హుటాహుటిన గాయపడ్డ రాజును క్యాంప్ లోని వైద్యశాలకు తరలించారు. సిఆర్పిఎఫ్ వైద్యులు డాక్టర్ నీరజ్ పాండే చికిత్స అందచేసి మందులను ఉచితంగా అందచేసారు. ప్రస్తుతం రాజు పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యుడు తెలిపారు. మానవత్వంతో క్షతగాత్రునికి వైద్యమందించిన డాక్టర్ పాండేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పోచమ్మ ఆలయ ధ్వంసం ఘటనపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా ఎస్పీకి బిజెపి నేతల ఫిర్యాదు



**చుంచుపల్లి, ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి )** గ్రామీణ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవమైన పోచమ్మ తల్లి ఆలయాన్ని ధ్వంసం చేసిన ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో బిజెపి నాయకులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ చుంచుపల్లి మండల పరిధిలోని కార్మిక ప్రాంతం గౌతమ్‌పూర్‌లో పోచమ్మ తల్లి ఆలయం, విగ్రహాన్ని ధ్వంసం చేయడం తీవ్ర విచారకరమన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని వదిలిపెట్టకుండా పోలీసులు వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. దేవాలయాలపై దాడులు జరగడం ఆందోళనకరమని ఇలాంటి ఘటనలను ఖండిస్తూ అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపైకి వచ్చి నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పోచమ్మ తల్లిని గ్రామదేవతగా కొలిచే ఆనవాయితీ ఉందని ఏ శుభ కార్యమైనా ఆమెకు పూజలు చేసిన తర్వాతే ప్రారంభించే సంప్రదాయం కొనసాగుతోందని గుర్తుచేశారు. ఇలాంటి ఘటనలను చిన్నచూపు చూస్తే భవిష్యత్తులో పెద్ద దేవాలయాలకూ ముప్పు ఏర్పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతోత్ వెంకన్న, బలగం శ్రీధర్, పొన్నకంటి రాజు, బడే రమేష్, మంగిలాల్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'దోస్త్' ప్రవేశాలు ప్రారంభం

- హెల్ప్ లైన్ సెంటర్‌ను ప్రారంభించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్
- మే 7 వరకు మొదటి దశ రిజిస్ట్రేషన్లకు అవకాశం

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 21 , ప్రజాజ్యోతి ,** భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) లలో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ అన్నారు. మంగళవారం నాడు డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు సంబంధించిన హెల్ప్ లైన్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ విద్య కోసం దోస్త్ డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ ద్వారా ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని, విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ ప్రక్రియలో మూడు దశలు ఉంటాయని అన్నారు.మొదటి దశ:-రిజిస్ట్రేషన్ మే 7 వరకు (ఫీజు రూ.200), వెబ్ ఆప్షన్ మే 30 వరకు సీట్ కేటాయింపు జూన్ 14 వరకు ఉంటుందని తెలిపారు.రెండవ దశ:-రిజిస్ట్రేషన్ మే 15 నుండి మే 30 వరకు (రూ.400).మూడవ దశ:- రిజిస్ట్రేషన్ మే 31 నుండి జూన్ 20 వరకు (ఫీజు రూ.400) మొదటి దశలో విద్యార్థులు నమోదు చేసుకొని వెబ్ ఆప్షన్ ఇవ్వాలని, సీట్లు మెరిట్ ఆధారంగా కేటాయిస్తారని, రెండు, మూడు దశల్లో ఖాళీ ఉన్న సీట్లను భర్తీ చేస్తారని ఆయన అన్నారు. ఒక విద్యార్థి గరిష్టంగా 60 కళాశాలలకు వెబ్ ఆప్షన్ ఇవ్వవచ్చునని, ఎంపికైన కళాశాలలో ఆన్లైన్ ద్వారా ఫీజు చెల్లించి సీటును నిర్ధారించుకోవాలని, పైన పేర్కొన్న అడ్మిషన్స్ ప్రక్రియలో సాంకేతిక మరియు ఇతర సమస్యలు పరిష్కరించుటకు మా కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని, అడ్మిషన్ ప్రక్రియను పూర్తిగా ఉచితంగా (రిజిస్ట్రేషన్ ఫీజు కాకుండా) ఈ సహాయ కేంద్రంలో చేయటం జరుగుతుందని అన్నారు.మా ప్రభుత్వ కళాశాలలో ఉచిత విద్య, నోట్ పుస్తకాలు, వసతి వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, మహిళలకు ప్రత్యేక సదుపాయాలు కలవని అన్నారు.భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వయం ప్రతిపత్తితో పాటు ఆధునిక సౌకర్యాలు, విశాలమైన తరగతి గదులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, డిజిటల్ తరగతి గదులు, ఆర్థికంగా బలహీన వర్గాల వారికి స్కాలర్షిప్, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, ఈ కళాశాలలో చేరిన విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని ఆయన అన్నారు.





# స్పష్టమైన ప్రణాళికతో విద్యా సంవత్సరాన్ని ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలి

- డీఈవో నాగలక్ష్మి

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 21,(ప్రజా జ్యోతి)**

ఈ విద్యా సంవత్సరం జరిగిన ప్రగతిని సమీక్షించుకొని స్పష్టమైన ప్రణాళికతో వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి బి. నాగలక్ష్మి అన్నారు. జిల్లా విద్యాశాఖ మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు , కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు తో మంగళవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జరిగిన సంవత్సరాంత సమీక్ష సమావేశంలో డీఈవో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రాథమిక స్థాయిలో ఎఫ్ ఎల్ ఎన్ , ఉన్నత స్థాయిలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమం లో జరిగిన ప్రగతిని , లోటుపాట్లను సమీక్షించుకొని వచ్చే విద్యా సంవత్సరం ఉన్నతమైన ఫలితాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. విద్యాశాఖలో జరిగే వివిధ కార్యక్రమాలైన పాఠశాల వారి విద్యార్థుల నమోదు, మూతబడిన పాఠశాలను తిరిగి తెరిపించడం, అదేవిధంగా గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి నమోదులో మార్పు, పిల్లల ఆధార్ ,అపార్ పరిస్థితి, ప్రతి పాఠశాల యొక్క మౌలిక వసతుల లభ్యత వివిధ అంశాలపై ప్రస్తుత స్థితిని తెలియజేస్తూ వచ్చే విద్యా సంవత్సరానికి ఎటువంటి లక్ష్యాన్ని నిర్దేశించుకుని పని చేయాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. అదేవిధంగా పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న మరమ్మతులు , నిర్మాణ పనులపై కూడా ఆయా ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులతో కలిపి సమీక్ష చేశారు. ఈ సంవత్సరం ప్రాథమిక స్థాయిలో ఎఫ్ ఎల్ ఎన్ , ఉన్నత స్థాయిలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమం, మండల విద్యాశాఖ అధికారులు , కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పాఠశాలలను సందర్శించిన వివరాలు మొదలగు వాటిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి చూపించి ఈ సంవత్సరం ఫలితాలను బేరీజు వేసుకొని వచ్చే సంవత్సరం 100% ఫలితాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పిల్లలు వేసవి సెలవులలో అభ్యసన ప్రక్రియకు దూరం కాకుండా ఉండటానికి వారికి 45 రోజులు పాటు ఎటువంటి రాత పనిని ఇవ్వాలో దిశా నిర్దేశం చేస్తూ పిల్లలందరూ ఈ రాత పనిలో నిమగ్నం అయ్యే విధముగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దానికై ప్రధానోపాధ్యాయులు ,మండల విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని విద్యార్థుల్లో అభ్యసన లోపం లేకుండా చూడాలని కోరారు. వివిధ మండలాల్లో భవిత భవనాల నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి పాఠశాలలు పునః ప్రారంభం నాటికి పిల్లలకి అందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ ఎస్ కే సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్‌కుమార్, బాలిక విద్యా కోఆర్డినేటర్ జే. అన్నామని, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.





## మావోయిస్టు కమాండర్ లొంగుబాటు

- లొంగిపోయిన మావోయిస్టు పై ఎనిమిది లక్షలు రివార్డ్
- ఏకే 47, ఆయుధాలు అప్పగింత



**చర్ల, ఏప్రిల్ 21:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో ఉత్తర బస్తర్‌లోని కాంకేర్ జిల్లాలో నక్సలైట్ నిర్మూలన ప్రచారం ఒక పెద్ద విజయాన్ని సాధించింది. పోలీసుల ప్రకారం, నిషేధిత మావోయిస్టు సంస్థలో చురుకైన సభ్యుడైన దర్భు షోరి లొంగిపోయాడు.ఇటీవలి కాలంలో చాలా మంది మావోయిస్టు కార్యకర్తలు హింసను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని నిర్ణయించుకుంటున్నారని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నిఖిల్ రాఖేచా తెలిపారు. ఈ నేపథ్యంలో 8 లక్షల రివార్డు కలిగిన పీ పీ సి ఏం ర్యాంక్ మావోయిస్టు దర్భు షోరి సోమవారం లొంగిపోయాడు.లొంగిపోయే సమయంలో దర్భు షోరి పోలీసులకు ఒక ఏ కె -47 రైఫిల్‌ను కూడా అప్పగించాడు. అతను ఉత్తర బస్తర్ డివిజన్ కమిటీ కింద ఉన్న పీ ఎల్ జి ఏ కంపెనీ నెం. 05లో చురుకుగా ఉండేవాడు.పోలీసు అధికారుల ప్రకారం దర్భు షోరి నుండి అందిన సమాచారం ఆధారంగా ఆ ప్రాంతంలో చురుకుగా ఉన్న ఇతర మావోయిస్టులను సంప్రదించి వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకురావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు అని అధికారులు అంటున్నారు.మావోయిస్టుల లొంగిపోవడాన్ని బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ పట్టలింగం స్వాగతించారు. హింసను విడనాడి జనజీవన స్రవంతిలోకి తిరిగి రావాలనుకునే మావోయిస్టులకు పూర్తి పునరావాస సౌకర్యాలు, అవకాశాలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.హింసా మార్గాన్ని ఎంచుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు. ఆయుధాలు వీడి శాంతియుత జీవితాన్ని స్వీకరించాలని ప్రభుత్వ పునరావాస విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు మావోయిస్టులకు నిరంతరం విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఐటీసీలో ప్రమాదం

- లారీ ఫైర్ పైపులైనుకు తగిలి డ్రైవర్ మృతి
- ఐటీసీ గేటు ఎదుట కుటుంబసభ్యుల ఆందోళన

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ఐటీసీ కర్మాగారంలో మంగళవారం లారీ ఫైర్ పైపులైనుకు తగలడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ మెడకు తీవ్ర గాయాలై మృతిచెందగా మరో ఇద్దరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఓ ట్రాన్సుపోర్టులో ముసలిమడుగుకు చెందిన తంబి(50) లారీడ్రైవర్ గా పనిచేస్తున్నాడు. లారీలో పల్ప్ మెటీరియల్ తీసుకుని ఐటీసీలోని పల్ప్ యార్డులో అన్లోడింగ్ చేసుకుని తిరిగి బయటి వర్కు సంబంధించి వెళుతుండగా లారీ యార్డు సమీపంలో ఉన్న ఫైర్ పైపులైనుకు లారీ బలంగా తగిలి పూర్తిగా మెల్ట్ అయింది. దీంతో ప్రధాన పైపు పగిలిపోవడంతో ఈ సంఘటనలో డ్రైవర్ కిందపడిపోవడంతో పైపులైనుకు సంబంధించిన పైపు మెడభాగంలో తగలడంతో తెగిపోయింది. సమాచారం అందుకున్న సెక్యూరిటీ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని అంబులెన్స్ లో తీవ్రంగా గాయపడిన డ్రైవర్ తంబిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు.కాగా భద్రాచలం వెళ్లే మార్గమధ్యంలో ప్రాణాలు పోయినట్లు నిర్ధారించారు. ఫైర్ పైపులైను పగిలిపోవడంతో ఉవ్వెత్తున నీరు ఎగిసిపడటంతో ఆ నీరంతా ఐటీసీ పక్కనే ఉన్న గోడ నుంచి సారపాకలోని పలు వీధుల్లోకి వచ్చి చేరింది. అప్పటికే సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై ఫైర్ పైపులైను కనెక్షన్ ఆపడంతో ఎగిసిపడిన నీటిఉధృతం పూర్తిగా తగ్గింది.

**ఐటీసీ గేటు ఎదుట కుటుంబసభ్యుల ఆందోళన...**

ఫైర్ పైపులైను పగలి ప్రమాదంలో మృతిచెందిన తంబి కుటుంబసభ్యులు ఐటీసీ గేటు వద్ద మంగళవారం సాయంత్రం ఆందోళన నిర్వహించారు. తన భర్తకు ఐటీసీ యాజమాన్యం పరిహారం ఇచ్చి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న ఐటీసీ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా న్యాయం చేస్తామని చెప్పడంతో కుటుంబసభ్యులు ఆందోళన విరమించారు.



# గిరిజన సాధికారతకు 'భద్రగిరి మార్ట్' దిక్సూచి

- భద్రగిరి మార్ట్ సృష్టి పై ప్రశంసల జల్లు
- ఐటీడీఏ పీవో రాహుల్‌కు సీనియర్ ఐఏఎస్ శాంతికుమారి అభినందనలు
- స్థానిక ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించ డంపై ప్రశంసల జల్లు






**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి**
భద్రాచలం పట్టణంలో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్ ఎంతో ప్రయోజనకరమని దీని ఏర్పాటులో విశేషంగా కృషి చేసిన భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్ అభినందనీయులని మెచ్చుకుంటూ వైస్ చైర్‌పర్సన్ మరియు డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం.సి.ఆర్ హెచ్.ఆర్.డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ ఐటీడీఏ పీవో రాహుల్ కు ప్రశంసా పత్రం పంపించారు.భద్రాద్రి మార్ట్ చేస్తున్న ప్రశంసనీయమైన కృషిని నేను ఈ పత్రం ద్వారా అభినందిస్తున్నట్లు తెలిపారు.స్థానిక గిరిజన ఉత్పత్తులకు విలువను జోడించి,బ్రాండింగ్ కల్పించి, భద్రగిరి మార్ట్ ద్వారా మార్కెట్ సౌకర్యాలను కల్పించడంలో మీ చొరవ నిజంగా అభినందనీయం అన్నారు.ఈ ప్రయత్నం గిరిజన వర్గాల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, వారి ఉత్పత్తులను విస్తృత మార్కెట్‌లతో అనుసంధానించడం ద్వారా వారిని సాధికారులను చేస్తుందని మరియు సమగ్ర అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందని నేను నమ్ముతున్నట్లు ఆ ప్రశంస పత్రంలో పేర్కొన్నారు.

## అభివృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోండి

- అర్హులైన ముస్లింలకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక భరోసా... బి నాగరాజు మున్సిపల్ కమిషనర్




**అశ్వారావుపేట, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి :** ఆర్థికంగా వెనుకబడిన ముస్లింలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి అవకాశాలను ప్రతి ఒక్కరు అందిపుచ్చుకోవాలని అశ్వారావుపేట మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు అన్నారు. మంగళవారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ "తురక కాషా" ముస్లింలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు టూల్ కిట్ జనరేటర్ లను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. 21సం, నుండి 55 సంవత్సరాల లోపు ముస్లింలకు ఈ స్కూటర్స్ ను సైతం అందిస్తుందన్నారు. అర్హులైన వారు ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్, సంబంధిత కుల సంఘం ద్వారా అందించిన కుల ధ్రువీకరణ పత్రంతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో సంబంధిత ఆన్లైన్ పోర్టర్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.

## “కొత్త రాజకీయ శక్తిగా వస్తున్నాం” కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ



**దమ్మపేట,ఏప్రిల్. 21 ప్రజా జ్యోతి** అశ్వారావుపేట నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం “కొత్త రాజకీయ శక్తిగా వస్తున్నాం”కు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను స్థానిక నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 25, 2026న ఉదయం 8 గంటలకు హైదరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్ (ఓఆర్ఆర్ ఎగ్జిట్ నం.6, మేడ్చల్)లో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్, సామాజిక ఉద్యమకారుడు, న్యాయవాది సోడెం వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.మాజీ సర్పంచ్ తాటి పోతు రాజు, కుర్సం రాంబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి ప్రజలకు మేలు కలిగేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పెద్దలు పాల్గొని తమ మద్దతును తెలియజేశారు.

## లేబరు కోడులకు వ్యతిరేకంగా లేబర్ బ్లాక్ డే

టేకులపల్లి,ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి :కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడు లకు వ్యతిరేకంగా ఐఎఫ్టియు జాతీయ కమిటీ లేబర్ బ్లాక్ డే గా నిర్వహించాలని పిలుపునిచ్చింది.ఈ పిలుపులో భాగంగా ఐ ఎఫ్ టి యు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం టేకులపల్లి లో నల్లజెండాలతో ఐ ఎఫ్ టి యు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో లేబర్ బ్లాక్ డేను నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా నిరంత రం పోరాడాలని అన్నారు. లేబరు కోడులను విరమించు కునే వరకు కార్మిక వర్గం పోరాడుతూ ఉండాలని పిలుపునిచ్చారు.నాలుగు లేబర్ కోడులను వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం తీర్మానం చేయాలని తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బోడ మంచా, మేకల వినోద్,గుగులోత్ రామారావు, దేగటి క్రాంతి కుమార్, కానుగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## సీతారామ ప్రాజెక్ట్ మట్టి మాయం

- నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు
- పగలు" లేదు,"రాత్రి" లేదు నా దందాకు ఎవడు అడ్డు లేడు. చక్రం తిప్పుతున్న విశ్వామిత్రుడు





**అశ్వాపురం, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం పరిధిలో సీతారాం ప్రాజెక్టు మట్టి దందా రోజురోజుకు పెరుగుతున్న వైనం దీనికి కారణం అధికారుల నిర్లక్ష్యం అంటారా? ముడుపులే కారణమంటారా? కళ్ళ ఎదుట ట్రాక్టర్లతో మట్టి తరలిస్తున్న చూసి చూడనట్టుగా ఉంటున్నారని ఆయా విభాగాల అధికారులకు సమాచారం పంపి రాత్రి అనకా పగలనక విచ్చలవిడిగా మట్టి దందా చేస్తున్నారని వాపోతున్న మండల ప్రజలు . కొందరు ఇదే పనిగా రాజకీయ నాయకుల అండదండలతో దందా సాగిస్తున్నారు. గ్రామ ప్రజలు అడ్డుపడతారని ఉద్దేశంతో నామమాత్ర పు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ట్రాక్టర్లుతో విచ్చలవిడిగా మట్టి తోల కాలు ఎన్నిసార్లు అధికారులు ట్రాక్టర్స్ ను పట్టుకున్న కేసు నమోదు చేసిన అదే పనిగా మట్టి దందసాగిస్తూ సీతమ్మ ప్రాజెక్ట మట్టిని కనుమరుగు చేస్తున్నారు. విలవిలలాడుతున్న సీతమ్మ ప్రాజెక్ట దీనికి కారణం బడా బాబుల అండదండలే అంటున్న మండల ప్రజలు. పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలనుసారంగా ఇందిరమ్మ ఇల్లు నిమిత్తము ఇసుక మట్టికి అనుమతిచ్చారు దీని ఆసరాగా చేసుకుని కొందరు ప్రబుద్ధులు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాటలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా మట్టి, ఇసుక దందా చేస్తున్నారని దీన్ని పాయం దృష్టికి తీసుకెళ్దాం అంటే పార్టీలో ఉన్న నాయకులు కూడా వాళ్ళకే కొమ్ము కాస్తున్నారని కొందరు మాట్లాడుకుంటున్నారని సమాచారం. ఇలా చేయడం వల్ల ప్రజల గుండెల్లో నిలిచిపోయిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లకు, పార్టీ,కూడా తలవంపులు వచ్చేలాగా ఉన్నాయని కొందరు మేధావులు ఆలోచన ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ దందాకు ముగింపు ఇవ్వగలరని కోరుతున్న ప్రజలు.

## అణగారిన మాలల పై కక్షలా

- ఏండ్లు గడిచిన మాలల జీవితాలకు వెలుగు లేదు
- మాల జన సమితి పినపాక అధ్యక్షులు చెట్టి సురేష్



**అశ్వాపురం, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** రాష్ట్రంలో మాలల ను కావాలనే తక్కువ చేస్తూ వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతియటానికి కుట్రలు జరుగుతున్నాయని మా ల జన సమితి జేఏసీ పినపాక నియోజకవర్గం అధ్యక్షులు చెట్టి సురేష్ ఆరోపించారు... అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే (sc) వర్గీకరణ ద్వారా మా లల కు విద్య, ఉపాధి అవకాశాలలో తీవ్ర అన్యాయం జరిగిందని తాజాగా ప్ర భుత్వం విడుదల చేసిన కుల గనన సర్వే లో కూడా మాలల పట్ల వివక్షత స్పష్టం గా కనిపిస్తుందని వారు విమర్శించారు...2011 జనాభా లెక్కల్లో 17 లక్షలు పైగా ఉన్న మాలల సంఖ్య తాజా సర్వేలో 14 లక్షలకు పడిపోవటం వెనక ప్రభుత్వ ఉదేశ్యపూర్వక వైఖరి ఉంది అని అనుమానం వ్యక్తం చేసారు.. మాలల ఉప కులాలను విడదీసి లేక్కించడం ద్వారా అసలు జనాభాని తగ్గించి చూపించే ప్రయత్నం చేసారు నేతకానీ,మాలసాలెల, మాల బైండ్ల వంటి కులాలను వేరు చేసి ఇతర గ్రూపులో చేర్చడం వలన ఈ పరిస్థితి ఏర్పడిందని వారు వ్యాకణించారు.. ఈ సర్వే శాస్త్రియంగా జరగలేదని వెంటనే రి సర్వే చెపట్టాలని వారు డిమాండ్ చేశారు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులతో కొంతమంది మాలలు అభివృద్ధి సాధిస్తే అగ్రవర్ణాలు సహిచలేక పోతున్నారని ఇంకా మెజార్టీ మాలలు వెనకబడి అంటరానితనాన్ని ఎదురుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. మాలలకు చెందిన ఎమ్మెల్యేలు ఎంపీ లు మంత్రులు ప్రజాప్రతినిధులు ఈ అంశంపై స్పందించకపోవడం చాలా బాధాకరమణి మాలల సమాజానికి జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించలేని వారు తమ పదవులకు రాజీనామా చేయాలని కోరారు..మాల విద్యార్థులు మేధావులు ఉద్యోగులు మేల్కొనాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో మాలజన సమితి అశ్వాపురం అధ్యక్షులు చెట్టి మనోజ్ కుమార్, మాల మహానాడు జిల్లా సహాయ కార్యదర్శి మేకల భాస్కర్,జూపల్లి ధ్రువకుమార్, చెట్టి మల్లేష్, రావుల అజయ్ కుమార్ పాల్గొన్నారు.

## నేడు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన



**టేకులపల్లి,ఏప్రిల్21, ప్రజాజ్యోతి:**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం పర్యటించనున్నారు.ఈ పర్యటనలో భాగంగా మండలంలో మొక్కంపాడు, మద్రాస్తండా అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమం చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్య కర్తలు,అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవల సిందిగా కోరారు.

## విశ్వహిందూ పరిషత్ ప్రఖండ సమావేశం



**చర్ల, ఏప్రిల్ 21: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని మారుతి నగర్ లో గల ఆంజనేయ స్వామి వారి ఆలయం ప్రాంగణంలో మంగళవారం విశ్వహిందూ పరిషత్ చర్ల ప్రఖండ సమావేశం ప్రఖండ కార్యదర్శి శివరాజు కిషోర్ కుమారులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అథిదిగా పాల్గొన్న వోరుగంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత శ్రేష్ఠమైనది హిందూ ధర్మం అనీ, హిందూ ధర్మంలో అనేక ఆచార పద్ధతులు ఉన్నా మనమంతా ఒకటేనని పేర్కొన్నారు. ప్రకృతినీ, మానవ విలువలనూ కాపాడుతున్నది కేవలం హిందూ ధర్మం మాత్రమేననీ ఇలాంటి గొప్ప ధర్మాన్ని మనందరం కలిసి కాపాడుకొవాలని పిలుపునిచ్చారు. హింధూ ధర్మం పైన కొన్ని శక్తులు అను నిత్యం దాడులు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రామోత్సవాలు, వీర హనుమాన్ విజయ యాత్ర గురించి సమీక్ష నిర్వహించారు. జిల్లా సంఘటన కార్యదర్శి గంగాధరి సీత మాట్లాడుతూ. మే 1 నుండి 10 వ తేదీ వరకు భాగ్యనగర్ క్షేత్ర వర్గ నర్సంపేట లో, మే 16 నుండి 23 వరకు గజ్వేల్ లో బజరంగ్ దళ్ తెలంగాణ ప్రాంత వర్గ, మే 24 నుండి 30 వరకు భాగ్యనగర్ (కూకట్ పల్లి)లో దుర్గావాహిని తెలంగాణ ప్రాంత వర్గ(శిక్షణ శిబిరం) నిర్వహించబోతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు కార్యకర్తలు, హిందుత్వవాదులు సహకరించాలని కోరారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ మందిర అర్చక పురోహిత్ తెలంగాణా ప్రాంత సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్ కుమార్ చేతులమీదుగా హిందూ కేలండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చర్ల ప్రఖండ ఉపాధ్యక్షులు ఇరసవడ్ల రాము, ఉపాధ్యక్షులు జెట్టి వెంకటేశ్వర్లు, సహ కార్యదర్శి అలవాల మురళీ, మీడియా ప్రముఖ్ బొబ్బిలిపాటి కిరణ్, ప్రఖండ బజరంగ్దళ్ సాప్తాహిక్ మిలన్ ప్రముఖ్ తోటపల్లి వంశీ, ప్రవీణ్ , కనకదుర్గమ్మ ఆలయ ధర్మకర్త రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అన్నం పెట్టే రైతును వంచించారు

- వాగ్దానాలను మాటలకే పరిమితం చేశారు
- ఏఐయుకేఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి..... గోకినేపల్లి ప్రభాకర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి



**అశ్వారావుపేట, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి :** అధికారమే పరమావధిగా అనేక వాగ్దానాలు చేసిన తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ రైతులను వంచిందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కావడి గుండ్ల గ్రామంలో కంగాల కల్లయ్య అధ్యక్షతన అఖిల భారత ఐక్య రైతు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా హాజరైన గోకినేపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలతో పాటు రైతులకు అనేక హామీలు ఇచ్చారని అధికారంలోకి రాగానే వాటి అమలు మరిచి రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సైతం రైతు ప్రయోజనాలను గాలికి వదిలేసి కార్పొరేట్లకు కొమ్ముకాస్తుందన్నారు. మే నెల 11,12,13 తేదీలలో ఇల్లందు పట్టణంలో ఏఐయుకేఎస్ జాతీయ మహాసభలు జరగనున్నాయని ఈ సభలకు దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరుకానున్నారు. మే 11వ తేదీన ఇల్లెందు పట్టణంలో ఫారెస్ట్ గ్రౌండ్ నుండి భారీ ప్రదర్శన నిర్వహించనున్నామన్నారు కార్యకర్తలు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గొంది లక్ష్మణరావు, కంగాల భూలక్ష్మి, వార్డు సభ్యులు కంగాల వంశీ కుమార్, పార్టీ గ్రామ నాయకులు కంగాల కన్నయ్య, పాండు రాజు, ఈదర మోహన్ రావు తెల్లం సత్యం, మడివి నాగేశ్వరరావు, కుంజా భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.






# పోలీస్ ప్రయత్నాలకు కార్పొరేషన్

# సహకారం శూన్యం?

- ట్రాఫిక్ నియంత్రణలో సమన్వయం లోపం బహిర్గతం
- బస్టాండ్–సూపర్ బజార్–ఓల్డ్ డిపో మార్గంలో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు
- ఇప్పటికే అరైవ్–అలైవ్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచుతున్న పోలీస్ శాఖ
- తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రమాదాల తీవ్రత పెరిగే అవకాశం

**కొత్తగూడెంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను నియంత్రించేందుకు పోలీస్ శాఖ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అరైవ్–అలైవ్ కార్యక్రమం ద్వారా వాహనదారులకు రోడ్డు భద్రతపై సూచనలు ఇస్తూ ప్రమాదాలను తగ్గించేందుకు కృషి చేస్తున్నారు. ఈ ప్రయత్నాలకు అనుగుణంగా కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పట్టణంలోని పుట్‌పాత్‌లు భారీగా ఆక్రమణలకు గురవ్వడంతో పాదచారులు రోడ్లపైనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీని వల్ల రోడ్డు ప్రమాదాలకు అవకాశం పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**

● కొత్తగూడెం, ప్రజాజ్యోతి

కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ నుంచి సూపర్ బజార్, ఓల్డ్ డిపో వరకు ప్రధాన వాణిజ్య ప్రాంతాల్లో పార్కింగ్ సదుపాయాల కొరత తీవ్రంగా కనిపిస్తోంది. షాపులు, హోటళ్ల వద్ద వాహనాలు రోడ్లపైనే నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు మరింతగా పెరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ కార్పొరేషన్ నుంచి తగిన చర్యలు లేకపోతే సమస్యలు పరిష్కారం కావడం కష్టమని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా కొత్తగూడెం కార్పొరేషన్ అధికారులు స్పందించి పుట్ పాత్ ఆక్రమణలను తొలగించి పార్కింగ్ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజల ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. లేకపోతే రానున్న రోజుల్లో కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొత్తగూడెంలో ట్రాఫిక్ సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.



### ››› ప్రతి వాహనదారుడికి భద్రత సందేశం చేరవేస్తున్న పోలీస్ శాఖ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా అరైవ్–అలైవ్ కార్యక్రమం కింద రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించేలా సూచనలు అందిస్తూ ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ కృషి కొనసాగుతోంది. ఈ కార్యక్రమాలు జిల్లా ప్రజల్లో చైతన్యం పెంచుతూ మంచి స్పందన పొందుతున్నాయి. పోలీస్ శాఖ తీసుకుంటున్న ఈ ముందడుగు చర్యలను జిల్లా ప్రజలు అభినందిస్తున్నారు.

### ››› కార్పొరేషన్ సహకారం లేకపోతే ట్రాఫిక్ నియంత్రణ కష్టమే

కార్పొరేషన్–పోలీస్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఒకవైపు పోలీసుల చర్యలు కొనసాగుతున్నప్పటికీ, మరోవైపు కార్పొరేషన్ నుంచి సరైన సహకారం లేకపోవడం వల్ల సమస్యలు పూర్తిగా నియంత్రణలోకి రావడం లేదు. రోడ్లపై అక్రమ పార్కింగ్, అడ్డదిడ్డంగా నిలిపే వాహనాలు, పుట్ పాత్ ఆక్రమణలు వంటి అంశాలు ట్రాఫిక్‌ను మరింత క్లిష్టంగా మారుస్తున్నాయి. రెండు శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపడితేనే కొత్తగూడెం పరిస్థితి మెరుగుపడే అవకాశముందని ప్రజలు భావిస్తున్నారు. ట్రాఫిక్ సమస్యలపై పోలీస్ శాఖ అధికారులు, కార్పొరేషన్ అధికారులు తక్షణమే సమగ్ర ప్రణాళికతో ముందుకు రావాలని ప్రజలు కోరుతున్నారు.

